వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 281 మంగళవారం | 21 మే 2024 | పేజీలు : 09 | వెల రూ. 5



# కేయూ ఇంచార్జి వీసీగా వాకాటి కరుణ

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

2లో..



8లో

## ప్రశ్నించే గొంతుకను గెలిపించండి..

అభివృద్ధికి పట్టం కట్టండి..

కొట్లాడి తెచ్చిన తెలంగాణ కొరివి దయ్యాల పాలైంది

పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఈటల




2లో..

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఎన్నికల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



8లో

## ఘనంగా మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పాత బస్తీపై పాలకుల నిర్లక్ష్యం

నీట మునుగుతున్న కాలనీలు

ప్రతీ ఏటా తప్పని ముంపు

చినుకుపడితే చిత్తడిగా మారుతున్న వైనం

పొంగి పొర్లుతున్న మురుగు కాలువలు

పరిష్కారం చూపని బల్దియా



# నీరు తగ్గదు.. మురుగు వదలదు

నీరు తగ్గదు.. మురుగు వదలదు అన్నట్లుగా మారింది పాతబస్తీ పరిస్థితి. ఇటీవల కురిసిన తేలికపాటి వర్షానికే ఈ ప్రాంతంలోని చాలా కాలనీలు మురికి కూపాలుగా మారాయి. చినుకుపడిందంటే చాలు ఈ ప్రాంతమంతా చిత్తడిగా మారుతోంది. లోతట్టు ప్రాంతాలు, కాలనీల్లోకి నీరు చేరడంతో నిద్రలేని రాత్రులు గడపాల్సిన దుస్థితి నెలకొంది. నీట మునుగుతున్న కాలనీలు.. పొంగి పొర్లుతున్న మురుగు కాలువలు ఈ ప్రాంత ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే వచ్చేది వర్షాకాలం.. పరిస్థితి మరెలా ఉంటుందోనన్న ఆందోళన జనంలో వ్యక్తమవుతోంది. ప్రతీ ఏటా అండర్ రైల్వే గేట్ ప్రాంతం ముంపుకు గురవుతున్నా పరిష్కారం చూపించాల్సిన బల్దియా పెద్దలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోంది. భారీ వర్షం పడిందంటే ఈ ప్రాంతం ద్వీపంను తలపిస్తోంది. నగరంతో పూర్తిగా సంబందాలు తెగిపోతున్నాయి. రాకపోకలు స్తంభించి పోతున్నాయి. బిక్కుబిక్కుమంటూ కాలం గడపాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అయినా వరంగల్ మహా నగరపాలక సంస్థ అధికారులు కంటితుడుపు చర్యలకే పరిమితం కావడాన్ని జనం జీర్ణించుకోలేక పోతున్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాంతంపై పాలకుల నిర్లక్ష్యాన్ని స్థానికులు ఎండగడుతున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

# నీరు తగ్గదు.. మురుగు వదలదు



**పాత బస్తీపై పాలకుల నిర్లక్ష్యం**

**చినుకుపడితే చిత్తడిగా మారుతున్న వైనం**

**నీట మునుగుతున్న కాలనీలు**

**పొంగి పొర్లుతున్న మురుగు కాలువలు**


**ప్రతీ ఏటా తప్పని ముంపు**

**పరిష్కారం చూపని బల్దియా**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వందల ఏళ్ల చరిత్ర కలిగిన పాత బస్తీపై గ్రేటర్ వరంగల్ పాలకులు చిన్నచూపు చూస్తున్నారు. చిన్నపాటి వర్షానికే ఈ ప్రాంతం చిగురుటాకులా వణికిపోతోంది. అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో సుమారు పది డివిజన్లు..లక్షమందికి పైగా ఓటర్లున్నా అభివృద్ధి సున్నా అన్న చందంగా మారింది. తేలికపాటి చినుకులనే ఈ ప్రాంతాలు జలమయమవుతున్నాయి. మురుగు కాలువలు పొంగి పొర్లుతున్నాయి. ఇండ్లలోకి మురుగు నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఈ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కు మంటూ నిద్ర లేని రాత్రులు గడపాల్సిన పరిస్థితి నెలకొంది.

## ఎస్ఆర్ఆర్ తోట లక్ష్మినగర్‌లో..

పాతబస్తీగా పిలువుబడుతున్న అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని చాలా ప్రాంతాలు చిరు జల్లులకే చిత్తడిగా మారుతున్నాయి. ఖాళీ ప్రాంతాలు మురుగు నీటితో నిండుకుంటున్నాయి. దీంతో గడప దాటి కాలు బయట పెట్టే పరిస్థితి కనిపించడంలేదు. రోజుల తరబడి మురుగు పేరుకుపోవడంతో దోమలు, ఈగలతో ఈ ప్రాంతం దయనీయంగా మారుతోంది. మురుగు కంపుతో ఈ ప్రాంత ప్రజలు ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నగరంలోని 33వ డివిజన్ ఎస్ ఆర్ ఆర్ తోట లక్ష్మినగర్ లో పరిస్థితి మరీ అధ్వాహ్నంగా మారింది. రహదారులు మురుగు నీటితో నిండుకున్నాయి. దీంతో వాహనాల రాకపోకలు కూడా కష్టంగానే సాగుతున్నాయి. ఈ ప్రాంతంలోని మురుగు కాలువలో సిల్ట్ తొలగించాల్సిన బల్దియా అధికారులు తూ..తూ మంత్రంగా పనులు ముగించడంతో కష్టాలు తప్పడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిల్ట్ పూర్తిగా తొలగించి కాలువపై కప్పు వేయడంద్వారా ఈ ప్రాంత ప్రజలకు దోమలు, ఇతర కీటకాలనుంచి రక్షణ లభిస్తుందంటున్నారు. ఈ విషయంలో స్థానిక కార్పొరేటర్ తోపాటు బల్దియా అధికారులు, ఇదే ప్రాంతంనుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కొండా సురేఖ ప్రత్యేక చొరువ చూపాలని, మురుగు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





## తెగిపోతున్న రాకపోకలు..

గత ఏడాది ఆగస్టులో 27 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. పలు చెరువులు, అనేక నాలాలు ఆక్రమణలకు గురికావడంతో భారీ స్థాయిలో వచ్చిన వరద అంతా నగరంలోనే నిలిచిపోయింది. 40 కాలనీలు పూర్తిగా నీటమునిగాయి. వందల కొద్దీ కాలనీలు జలమయం అయ్యాయి. భారీగా ఆస్తినష్టం వాటిల్లింది. పాతబస్తీకి ఇతర ప్రాంతాలతో సంబందాలు తెగిపోయాయి. అండర్ రైల్వే గేట్ ప్రాంత వాసులు నగరంలోకి వచ్చేందుకు ఉన్న రెండు అండర్ బ్రిడ్జిలు నీటితో నిండిపోయాయి. నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్ ఒక్కటే పెద్ద దిక్కుగా మారింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాదంటే చింతల్ ఫ్లై ఓవర్ ఎక్కాల్సిందే. అటువైపు పోదామన్నా పరిసర ప్రాంతాలన్నీ నీటితో నిండుకోవడంతో ప్రయాణం నరకంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చర్యలు శూన్యం..

దీంతో స్పందించిన అధికారులు గ్రేటర్ వరంగల్ పరిధిలోని చెరువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతామంటూ ప్రకటించారు. క్షుణ్ణంగా సర్వే చేసి చెరువుల ఎఫ్ఎల్, ఇతర హద్దులు తేల్చుతామని, వాటి పరిధిలో ఎన్ని ఇండ్లు, ఇతర నిర్మాణాలు ఉన్నాయో గుర్తిస్తామంటూ వెల్లడించారు. కానీ ఇప్పటికీ ఎలాంటి చర్యలూ చేపట్టిన దాఖలాలు లేవు. వరంగల్ శివనగర్ లో కబ్జాల పాలై ఇరుకుగా మారిన శివనగర్ నాలా, బొందివాగు నాలా సహా అన్నీ ఆక్రమణలతో కుదించుకుపోయినా పాలకులకు చీమ కుట్టినట్లుగా కూడా లేదు. దీంతో భారీ వర్షాలు పడినప్పుడు వరద అంతా రోడ్ల మీద ప్రవహించి కాలనీలను ముంచెత్తుతున్నాయి. ప్రతి ఏటా అండర్ రైల్వేగేట్ ప్రాంతం ముంపుకు గురవుతోంది.

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఎన్నికల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 27న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది విధి నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఉపఎన్నికల నిర్వహణలో విధులు నిర్వర్తించనున్న పీవో, ఏపీవో, ఇతర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల రోజున నిర్వర్తించే విధి నిర్వహణ, బాధ్యతలపై శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ ఆర్డీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 26వ తేదీన హనుమకొండ కేడీసీలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సిబ్బంది ఉదయం 7గంటలకు పంపిణీ కేంద్రానికి రావాలన్నారు. 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బ్యాలెట్ పేపర్ వినియోగం కనుక పోలింగ్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల రోజున పోలింగ్ సిబ్బంది విధి నిర్వహణ గురించి మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాంబాబు, మహేందర్, శ్రీనివాస స్వామి, తదితరులు అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్స్ వినియోగాన్ని పీఓ, ఏపీఓలకు ప్రత్యక్షంగా మాస్టర్ ట్రైనర్లు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ఆర్డీవోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్, వివిధ మండలాల తహసీల్దార్లు, పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

# పది రోజుల్లో.. వంద శాతం కొనుగోళ్లు పూర్తి కావాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు పి.గోపి**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి.గోపి అధికారులను ఆదేశించారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడారు. జూన్ మొదటి వారంలోగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వంద శాతం కొనుగోళ్లు పూర్తి కావాలని ఆదేశించారు. ఎక్కడ రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని, సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తూ ధాన్యం అమ్మిన రైతులకు సత్వరమే డబ్బులు అందేలా చూడాలన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే ప్రభుత్వం నిర్దేశించిన కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈప్రక్రియ దాదాపు వందశాతం పూర్తయ్యేలా అదనపు కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఇప్పటి వరకు 14,992 క్వింటాళ్ల ధాన్యం 275 మంది రైతుల నుంచి సేకరించి రూ.3.28 కోట్లు చెల్లించామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీఓ కౌసల్య దేవి, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయల్, జిల్లా పౌరసరఫరాల అధికారి శివ ప్రసాద్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యా రాణి, సహాయ పౌరసరఫరాల అధికారి షా ఫైసల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఇంచార్జి వీసీగా వాకాటి కరుణ

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం ఇంచార్జి వీసీగా వాకాటి కరుణను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు ఇంచార్జి వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా దాన కిషోర్,
జేఎన్టీయూ వీసీగా బుర్ర వెంకటేశం, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వీసీగా రిజ్వి, తెలంగాణ వర్సిటీ వీసీగా సందీప్ సుల్తానియా, తెలుగు యూనివర్సిటీ వీసీగా శైలజ రామయ్య, మహాత్మా గాంధీ వీసీగా నవీన్ మిట్టల్, శాతవాహన వర్సిటీ వీసీగా సురేంద్రమోహన్, జవహర్లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీ వీసీగా జయేష్ రంజన్, పాలమూరు వీసీగా నదీం అహ్మద్ లను నియమించింది.

## రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్–నల్గొండ–ఖమ్మం పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన విద్యావేత్త ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పెద్దల సభకు పంపిద్దామని బీఆర్ఎస్వీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో శాసనమండలిలో మోసపూరిత కాంగ్రెస్ హామీలను ప్రశ్నించే సత్తా రాకేష్ రెడ్డికే సాధ్యమని తెలిపారు. నీరుకుల్ల గ్రామంలో మంగళవారం ఎమ్మెల్సీ క్లస్టర్ ఇంచార్జి, బీఆర్ఎస్వీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్ పట్ట భద్రులను కలిసి మాట్లాడారు.

## పట్టభద్రుల ముందస్తు సన్నాహక సమావేశం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఖమ్మం–వరంగల్–నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి జిల్లాల అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో సాయి కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఉదయం పట్టభద్రుల సన్నాహక ముందస్తు సమావేశం నిర్వహించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో సాయి కన్వెన్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం ఈ సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంచార్జిలు, మాజీ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, కరీంనగర్ మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ హరి శంకర్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, హరి రమాదేవి, కార్పొరేటర్లు, వరంగల్ తూర్పు గ్రాడ్యుయేట్ డివిజన్ ఇంచార్జులు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఇంట్లో దొంగల బీభత్సం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసిన ఇంటిని టార్గెట్ గా చేసుకొని చోరికి పాల్పడ్డారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలో ఓ ఇంట్లో కిరాయికుంటున్న సుందర్ అనే కానిస్టేబుల్ ఇంట్లో చోరీ చేశారు. తులం బంగారం, రూ.46,000 నగదు దొంగలు అపహరించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో నమూనాలు సేకరించడంతో పాటు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తడి, పొడి చెత్త సేకరణ చేయాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** అమ్మాపురం గ్రామంలోని నర్సరీ అవెన్యూ ప్లాంటేషన్ డంపింగ్ యార్డ్ సెగ్రిగేషన్ షెడ్ శ్మశాన వాటికలను మంగళవారం పంచాయతీ అధికారి హరి ప్రసాద్ పరిశీలించారు. గ్రామంలో తడి పొడి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతుందా లేదా అని గ్రామంలోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణను, గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌస్, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూకే పార్లమెంట్ బరిలో తెలుగు బిడ్డ

### లేబర్ పార్టీ అభ్యర్థిగా ఉదయ్ నాగరాజు
### ఆయనది ఉమ్మడి కరీంనగర్ జిల్లా శనిగరం




**వరంగల్ వాయిస్, కోహెడ :** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి తెలుగు బిడ్డ ఎంపికయ్యా రు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరానికి చెందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ నుంచి ఎన్ని కల బరిలో నిలుస్తునారు. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ లేబర్ పార్టీ పార్లమెంటరీ కాండిడేట్ గా పార్టీ ప్రకటించింది. "నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ "బౌండరీకమిషన్ "సూచనతో కొత్తగా ఏర్పడ్డ పార్లమెంట్ నియోజకవర్గం. ప్రఖ్యాత సర్వే సంస్థ ఎలెక్టోరల్ కాల్కు లస్ ప్రకారం నియోజకవర్గంలో 68 శాతం లేబర్ పార్టీ గెలవబోతుందన్న అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం బ్రిటన్ లోనూ ఎన్నికల హడావిడి మొదలైంది. భారతదేశంలో ఇప్పటికే ఎన్నికలు జరుగుతుండగా ఈ సంవత్సరంలోనే బ్రిటన్, అమెరికాల్లోనూ ఎన్నికలు జరుగనున్నాయి. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ –పాలస్తీనా సంఘర్షణ, పప్రంచవ్యా ప్తంగా ఆర్థిక మాంద్యం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జరుగుతున్న బ్రిటన్, అమెరికా ఎన్ని కల మీద పప్రంచ దేశాల దృష్టి కేంద్రీక్రృతమై ఉంది. కాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో ఉదయ్ నాగరాజు జన్మించారు. శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు హనుమంతరావు, నిర్మలాదేవి దంపతుల కుమారుడు. చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వం కలిగి ఉండే ఉదయ్ అంచెలంచలుగా ఎదిగారు. బ్రిటన్ లోని పప్రంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ అఫ్ లండన్ లో పాలనా శాస్త్రంలో పీజీ చేశారు. పప్రంచ సమాజం, బావితరాలపై ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పభ్రావం ముందుగానే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ అనేథింక్–ట్యాక్ ని నెలకొల్పా రు. అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు. క్షేత్రస్థాయి సమస్యలపైన ఉదయ్ కు మంచి పట్టు ఉంది. స్కూ ల్ గవర్నర్ గా, వలంటీర్ గా, విస్తృత రాజకీయ పచ్రారకుడిగా ఒక దశాబ్దకాలంగా ఇంటింటికీ పచ్రారంతో సామాన్యుల కష్టాలపై మంచి అవగాహన సాధించారు. దాదాపు అన్ని సర్వే సంస్థల పక్రారం ఈ ఎన్ని కల్లో లేబర్ పార్టీ అఖండ విజయం సాధించి పభ్రుత్వం నెలకొల్పనుంది. ప్రఖ్యాత తెలుగు రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ కూడా ఈ సర్వేల ఆధారంగా కన్సర్వేటివ్ పార్టీ కనీవిని ఎరుగని రీతిలో ఓడిపోయి లేబర్ పార్టీ గెలుస్తుందని విశ్లేషించారు. గత కొన్ని ఎన్నికల్లోనూ లేబర్ పార్టీ ఎంపీలు వరుసగా గెలుస్తూ వస్తున్నా రు. ఈ నెల జరిగిన కౌన్సి లర్, రాష్ట్ర మేయర్ ఎన్ని కలోనూ లేబర్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో తెలుగు ముద్దు బిడ్డ ఉదయ్ నాగరాజు కూడా బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తుంది.

## అనుమతి లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోచమ్మ మైదాన్ వేణు రావు కాలనీలో అనుమతి లేకుండా నడుస్తున్న ఏకశిల జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని ఏఐఎస్ బీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ బీ నాయకులు రోహిత్ , ప్రవీణ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతి లేకుండా నగర్ నడిబొడ్డున దర్జాగా ప్రజలకు మోసం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఏకశిల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనుమతి లేకుండా నడుస్తున్న ఏకశిలా బ్రాంచ్ ను వరంగల్ జిల్లా డీఐఈఓ తక్షణమే సీజ్ చేయాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు వరంగల్ వేణు రావు కాలనీకి చెందిన ఏకశిలా బ్రాంచ్ లో తమ పిల్లలకు అడ్మిషన్ తీసుకొని తమ పిల్లల భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని హెచ్చరించారు. తక్షణమే విచారణ చేపట్టి జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ఈ బ్రాంచ్ లో సీజ్ చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలకు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోహన్, నితిన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక హాస్పిటల్ ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మండలంలో అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన వినాయక హాస్పిటల్ ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, పోపా అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ చేతుల మీదుగా వైభవంగా ప్రారంభించారు. ఈ హాస్పిటల్ యజమాని సతీష్ మాట్లాడుతూ ఈ వినాయక హాస్పిటల్ అత్యాధునిక సౌకర్యాలతో పాటు నిష్ణాతులైన అయిన ప్రొఫెసర్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనుభవం గల డాక్టర్లు అవినాష్, డాక్టర్ ఓరుగంటి తిరుపతి, డాక్టర్ అభిలాష్, డాక్టర్ మొహమ్మద్ యాసిన్, కాపౌండర్స్ తో, అత్యాధునిక టెక్నాలజీ సౌకర్యాలతో, ల్యాబ్, ఈసీజీ ఎక్స్రే లాంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. పరకాల మండల ప్రజలతో పాటు ఇతర మండలాల ప్రజలు కూడా వినాయక హాస్పిటల్ సేవలు వినియోగించుకోవాలని యజమాని సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ పరకాలకు చెందిన పలువురు డాక్టర్లు, ఆర్ఎంపీలు, పీఎంపీలు, వ్యాపార సంస్థ యజమానులు, సంజయ్ గ్లాస్ మార్ట్ అధినేత సంజీవయ్య, బాబు, తిరుపతి, కిరణ్, రాజు, దేవేందర్, రవి, అజయ్, శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

### వరంగల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్



**వరంగల్ వాయిస్, మొగిలిచెర్ల :** వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా వరంగల్ జిల్లాలోని, పరకాల నియోజకవర్గం, గీసుకొండ మండలం, గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్స్, ప్రైవేట్ టీచర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, డిగ్రీ అయిపోయి ఎమ్మెల్సీ ఓటు ఉన్న అభ్యర్థుల ఇండ్లకు వెళ్లి ప్రచారం చేశారు. గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఎందుకు వేయాలో వివరిస్తూ పాంప్లెంట్ పంచుతూ, డోర్ స్టిక్కర్ వేస్తూ కలవడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్, అలియాస్ తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటు వేసిన అవి మురికి కాలువలో వేసినట్టేనని అన్నారు. తీన్మార్ మల్లన్న గెలిచినా, ఏనుగుల రాకేష్ రెడ్డి గెలిచినా డిగ్రీ పట్టభద్రులకు, ప్రైవేటు ఉద్యోగస్తులకు ఒరిగేది ఏమీ లేదన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి గెలిస్తే ప్రైవేట్, ప్రభుత్వ, డిగ్రీ అయిపోయి నిరుద్యోగులుకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి, ప్రతి బీజేపీ కార్యకర్త, బిజెపి నాయకులు భారతదేశ సరిహద్దు సైనికుల వలె గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, సొసైటీ డైరెక్టర్ లెంకలపల్లి స్వామి, రాచమల్ల వీరస్వామి, రాధారపు మల్లికార్జున్, కునమల్ల రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంకేతిక రంగాన్ని రాజీవ్ పరుగులు పెట్టించారు

## రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, ములుగు :** ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులతో సాంకేతిక రంగాన్ని రాజీవ్ పరుగులు పెట్టించారని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేసింది రాజీవ్ గాంధీ అని కొనియాడారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. హైదారాబాద్‌లోని మంత్రి సీతక్క క్యాంప్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి సీతక్క నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూకంప్యూటర్ విద్యను అమలు చేసి దేశంలోని యువతకు ఉపాధి ఆవ కాశాలు కల్పించిన ఘనత మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. గాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవకే అంకితమైందన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడని కొనియాడారు. గ్రామ స్వరాజ్యం తీసుకురావాలని 73, 74 అమెండ్మెంట్ ద్వారా పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి కేంద్రం నుంచి గ్రామపంచాయతీలకు నేరుగా నిధులను పంపించే వ్యవస్థను ఆనాటి ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన విషయాన్ని దేశంలో ఉన్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు గుర్తు చేసుకోవాలన్నారు. స్థానిక సంస్థలు గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేసిన గొప్ప మహనీయుడు రాజీవ్ గాంధీ అని, ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని స్థానిక నెల్లికుదురు, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారత ప్రధానిగా చేసిన సేవలను గుర్తుతెచ్చుకొని స్మరించుకున్నారు. వారి ఆశయాలను సాధించే దిశగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి హయాంలో సాంకేతిక రంగంలో చేసిన సంస్కరణలతోనే ఇప్పుడు మనం మొబైల్స్ కంప్యూటర్స్, లాప్ టాప్స్ లాంటి వాటిని వాడుతున్నామని అన్నారు. పేద కుటుంబాలకు చాలా విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి , డీసీసీ ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, నైనాల ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య, వైస్ ఎంపీపీ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నపబోయిన శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్, మాజీ సర్పంచ్ మల్లేశం కొప్పు శీను, ప్రకాష్, భాస్కర్ నాయక్, బండారి మల్లయ్య, దేవేందర్ నాయక్, సురేష్, సంతోష్, ఉపేందర్, అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ లోని ఎల్బీఆర్ కాలనీలో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప నాయకుడని కొనియాడారు. నేరుగా గ్రామాలకు, పట్టణాలకు నిధులు పంపిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. భారతదేశం కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలర్పించిన గొప్ప నాయకుడని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. కాలనీ అధ్యక్షుడు దౌడు నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, జంగం ప్రభాకర్, మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు గూడ శారద, ఎల్బీఆర్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు దౌడు నాగరాజ్, మార్క్ సరళా దేవి, శ్రీవిద్య, రేణుక, శ్రీలత, రబ్బాని, ఎల్బీఆర్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ మాట్లాడుతూ భారత జాతికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మర్చిపోలేనివని అన్నారు. భారత జాతి తల్లి తనయుల ఆత్మ బలిదానాలు జ్ఞాపకం మర్చిపోలేదని, వారి ఆశయ సాధనలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద యాకయ్య గౌడ్, నియోజవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి రుపికా శ్రావణ్ కుమార్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మండల నాయకులు, బొంత శ్రీనివాస్, కుండే కుమారస్వామి, జోరు వీరయ్య, ననుమాస కరుణాకర్ గౌడ్, పోలేపల్లి భిక్షపతి, ననుమాస వీరస్వామి, చెవ్వ వెంకటేశ్వర్లు, లక్క విజయ్, ఉప్పల వీరస్వామి, బండి పద్మ, మాదాసి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో దివంగత నేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉమ్మడి పరకాల ఎస్సీ సెల్ బొమ్మకంటి చంద్రమౌళి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి శాస్త్ర సాంకేతిక రంగాన్ని తీసుకువచ్చిన నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆధునిక భావాలు, నిర్ణయాత్మక శక్తి కలిగిన రాజీవ్‌గాంధీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాని అని తెలిపారు. భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో రాజీవ్ గాంధీ అగ్రగామిగా నిలిపారన్నారు. కంప్యూటర్ విద్యను అమలు చేసే దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవకై అంకితమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, చెరుపెల్లి మొగిలి, బొచ్చు జితేందర్, బొచ్చు కట్టయ్య, ఒంటీరు సుధాకర్, ఒంటేరు రవికుమార్, బొచ్చు బాబు,లక్కం శంకర్ వసంత అభిమానులు, కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారుు

### మరిపెడలో..



**వరంగల్ వాయిస్, మరిపెడ :** స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో భారత రత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించారు. మరిపెడ పట్టణ అధ్యక్షుడు ఎస్కే తాజుద్దీన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్యా వెంకన్న, సోమన్న గౌడ్, జాటోత్ సురేష్ నాయక్, అక్కినపల్లి వెంకట్ సాయి, జోగి రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్, రవి, గడ్డం మల్చూర్, షేక్ సిరాజ్, గంగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### శాయంపేటలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** భారతదేశంలో సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, రఫీ, రవిపాల్, ప్రపంచ రెడ్డి, ప్రేమ్ సాగర్, రాజేందర్, రాజు, పత్తి శీను, వల్పదాసు రాము, కోల శీను పాల్గొన్నారు.

## మహానేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ




**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారతానికి పునాదులు వేసి.. అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి.. ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ముఖ్యనాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

### కాజీపేటలో..



**వరంగల్ వాయిస్, కాజీపేట :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణంలోని 47వ డివిజన్ బోడగుట్టలో కాంగ్రెస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షుడు దొంగల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇప్ప శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆధునిక భారతానికి పునాదులు వేసి అణగారిన బ్రతుకులలో వెలుగులు నింపి, ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బ్రతికిన మహానేత, దేశానికి దిశానిర్దేశం చూపిన మార్గదర్శకులు, ఆధునిక భారతదేశ సృష్టికర్త రాజీవ్ గాంధీ అని అన్నారు. ఆయన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 47 వ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ బిలాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు పోలిశెట్టి సాయినాథ్ పటేల్, కొండ్ర ఎల్లయ్య, పిడుగు కుమార్ యాదవ్, కడిదల నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఆత్మీయ సమావేశం

## హాజరైన బీజేపీ నేత ఈటల రాజేందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం హనుమకొండ కిషన్ పురలోని వాగ్దేవి కాలేజీలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి డా.వి.మురళీధర్ గౌడ్, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పులి సర్వోత్తం రెడ్డి, వాగ్దేవి సంస్థల అధినేత చందుపట్ల దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ



**వరంగల్ వాయిస్, కన్నాయిగూడెం :** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. మంగళవారం కన్నాయిగూడెం మండలం లోని సింగారం, ఏటూరు, కంతనపల్లి గ్రామాలలోని పాఠశాలలలో జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పి.శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తరగతి గదుల్లోని లైట్ లు, ఫ్యాన్ల నిర్వహణను పర్యవేక్షించారు. మరుగుదొడ్లను పరిశీలించి, వాటిపై రూఫ్ ను, తలుపుల మరమ్మతులను సరైన విధంగా అమర్చాలని సిబ్బందిని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు పాఠశాల వాతావరణం ఒక నూతన అనుభూతిని కలిగించే విధంగా పాఠశాల పరిసరాలను ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల ప్రత్యేక అధికారి ఏపీడీ వెంకటనారాయణ, ఎంపీడీవో, ఎంఈవో రాజేష్, పంచాయతీరాజ్ ఏఈ, ఎంపీవో, ఇతర అధికారులు పాల్గొన్నారు

# 24న జరుగనున్న పాలీసెట్ పరీక్షకు ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్ మహబూబాబాద్ :** ఈనెల 24న జరిగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు (పాలిసెట్)-2024 అన్ని ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డి.శోభారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 24న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించేది లేదని తెలిపారు. పరీక్షకు వచ్చేవారు హాల్ టికెట్, పెన్సిల్, బాల్ పాయింట్ పెన్ తీసుకొని రావాలన్నారు. హాల్ టికెట్ను polycet.sbtet.telangana. gov.in website నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని, పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి SBTET SERVICES app%ýË" %Polycet exam center locator ఉపయోగించుకోగలరని తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, తక్షశిల హై స్కూల్, పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్, శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్, ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ పక్కన గల గవర్నమెంట్ హైస్కూల్, రైల్వే స్టేషన్ రోడ్డులోని గవర్నమెంట్ బాలికల జూనియర్ కళాశాలలో మొత్తం (6) సెంటర్లలో 1,609 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, విద్యార్థులు పరీక్ష హాలులోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు 14వ డివిజన్ ఏనుమాముల బాలాజీ నగర్ లో మంగళవారం పట్టభద్రుల నివాసానికి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అడుప మహేష్, సయ్యద్ ఇంతియాజ్ లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నపై అసత్యపు మాటలు ప్రతిపక్ష పార్టీలు అనడం సిగ్గుచేటన్నారు. ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరిన తీన్మార్ మల్లన్నకు ఇంతవరకు జవాబే లేదని, ఇలాంటి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మబోరని అన్నారు. ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం అభిలాష్, పురాణం రవి, సారంగం టోనీ, మచ్చర్ల స్టాలిన్, కోగిల సుధాకర్, గాదె అనిల్, వినయ్ పాల్గొన్నారు.

# ప్రతి రైలులో సాధారణ భోగీలను ఐదుకు పెంచాలి




**వరంగల్ వాయిస్, ఆదిలాబాద్ :** ప్రతి రైలులో సాధారణ భోగీల సంఖ్యను ఐదుకు పెంచాలని ఐదు సాధారణ భోగీల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్, జాతీయఅవార్డు గ్రహీత-డాక్టర్ పరికిపండ్ల అశోక్ దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కార్యక్రమాలను ప్రారంభించారు. ఐదు సాధారణ భోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల గాంధీ మార్గంలో ఉద్యమాన్ని వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు దేశవ్యాప్తంగా సుమారు 60 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉండగా, ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఆగమ్య గోచరంగా ఉంటుందన్నారు. సీట్లు తక్కువగా ఉండటం, బోగీల్లో స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో తీవ్ర గాయాలై చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని భారతదేశంలోని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా - టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినా హిల్స్ ,న్యూఢిల్లీ-110011 చిరునామాకు మన బాధను, డిమాండ్ ను అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని, అంతేకాకుండా ప్రతి ఒక్కరూ వారి మిత్రులు, బంధువుల ద్వారా ఒక్కొక్కరు 100 మందితో రాయించి పోస్ట్ చేయాలన్నారు. ఈ విషయాన్ని వందమందికి వాట్సప్ గ్రూపులలో షేర్ చేయాలని, అంతేకాకుండా @PMOIndiaకు ట్విట్టర్ ఖాతాలో X ద్వారా ట్వీట్ చేయాలని కోరారు. వివరాలకు 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. ఆదిలాబాద్ లోజరిగిన కార్యక్రమాలకు సామాజికవేత్తలు కుర్రా నరేష్, దొంతుల ప్రవీణ్ సమన్వయకర్తలుగా వ్యవహరించగా నగరంలోని పలు ప్రాంతాల్లోని వాకర్సు అసోసియేషన్లు, ప్రముఖులు ఉత్తరాల కార్యక్రమానికి మద్దతు తెలిపి ఉత్తరాలు రాసి పంపారు.

# దూరవిద్యకు పూర్వ వైభవం కోసం కృషి



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం, దూరవిద్య కేంద్రం మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీనివాస్ రావు ఇరు వైపుల ఉన్న ద్వారాలు మూసి ఉద్యోగులపై కర్కశంగా ప్రవర్తించారని, బోధన, బోధనేతర సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో జీవితం కొనసాగిస్తున్న ఉద్యోగులకు గేట్లు మూయడం వల్ల దాదాపు 50 మంది ఉద్యోగుల బైకులు రోడ్డుమీద నిలపాల్సి వచ్చింది. వాహనాలకు భద్రత లేక పోలీసు చలాన్స్ కట్టలేక అనేకమార్లు డైరెక్టర్ కు వినతి పత్రం ఇచ్చినప్పటికీ, ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అండదండలతో ఉద్యోగులపై వివక్ష కనబర్చడం జరిగింది. విశ్వవిద్యాలయానికి కల్పవృక్షంగా ఉన్న దూర విద్యా కేంద్రం రెండు గేట్లు మూసేసరికి ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు కొంత అయోమయమైన పరిస్థితి ఏర్పడింది. వీరి నిర్వాకం వల్ల మూడు సంవత్సరాలుగా అడ్మిషన్ కూడా తగ్గినాయి. విద్యతో ముందడుగు అనే నినాదం నీరు కారి, దూరవిద్యా కేంద్రం మూతబడి ఉద్యోగులు రోడ్డు మీద పడే పరిస్థితి వచ్చింది. అందుకోసం విద్యార్థులకు చేరువలో ఉండాలని, దూర విద్యా కేంద్ర పరిరక్షణ ఐక్య ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గేట్లు చేరడం జరిగింది. అనంతరం ఉద్యోగులకు ఇబ్బంది కలగకుండా ఉదయం, సాయంత్రం గేట్లు తీసి పెట్టాలని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వల్లూరి రామచంద్రంకు కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దూరవిద్య ఐక్య ఉద్యోగుల సంఘం చైర్మన్ డాక్టర్ సంగని మల్లేశ్వర్, జిల్లా పూలే ఆశయ సాధన సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, డాక్టర్ కొట్టె భాస్కర్, ప్రధాన కార్యదర్శి పోలెపాక ప్రతాప్, ఉద్యోగుల సంఘం నాయకులు బండి వెంకటేశ్వర్లు, బాల్నే నాగేశ్వరరావు, దినసరి వేతన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకునూరి సుదయ్య, ఉపాధ్యక్షులు గౌస్ పాషా, దూర విద్యా కేంద్రం, డాక్టర్ నల్ల వేమన, డాక్టర్ తాటికాయల కుమారస్వామి, మహిళా సంఘం నాయకులు టి విజయశ్రీ , డాక్టర్ దేవ కుమారి, పి పద్మావతి, సల్మా, అల్లి రామకృష్ణ , నీలం ప్రనువ్ పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దు

## ట్రాఫిక్ సీఐ కె.శ్రీధర్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని వరంగల్ ట్రాఫిక్ సీఐ కె. శ్రీధర్ తెలిపారు. వరంగల్ నగరంలో ముఖ్య కూడలిలో తనిఖీలు నిర్వహించిన సందర్భంగా పట్టుబడ్డ లైసెన్స్ లేని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మంగళవారం వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ 06 మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ. 6,500 జరిమానా విధించారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులో 23మందికి రూ.28,100 జరిమాన విధించినట్లు ట్రాఫిక్ సీఐ శ్రీధర్ తెలిపారు.

# గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా నిలవండి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ హంటర్ రోడ్డులోని బీజేపీ పార్లమెంట్ కార్యాలయంలో వరంగల్, నల్గొండ, ఖమ్మం, పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పార్లమెంట్ ప్రభారీ మురళీధర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి



**వరంగల్ వాయిస్, ములుగు :** ఈనెల 27న జరుగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ను సమర్థవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ సత్యాపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ సత్యాపాల్ రెడ్డి వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై పీఓలు, ఏపీఓలకు, ఓపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలు పీవోలు , ఏపీవోలు, ఓపీఓల పాత్ర కీలకంగా ఉంటుందని ఎన్నికల సంఘం విధివిధానాలపై అందరికీ అవగాహన ఉండాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఓటర్లు బ్యాలెట్ బాక్స్ లలో బ్యాలెట్ పేపర్ తో ఓటు వేస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, సూపర్ ఇండెంట్ శివకుమార్, ఎలక్షన్ డీటీలు విజయ్, అనిస్ ఫాతిమా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి కాంగ్రెస్ మార్క్ మోసం

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మోసపూరిత మాటలతో రైతులను ఆగం చేస్తూ పరిపాలన చేతకాక కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విరుచుకుపడ్డారు. తొర్రూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడారు. రైతులు ఎంతైనా వడ్లు పండించుకోండి రూ. 500 బోనస్ ఇచ్చి కొనే బాధ్యత నాది అని సరిగ్గా నెల రోజుల క్రితం ఏప్రిల్ 21న నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ, నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ తర్వాత సన్న వడ్లు పండించిన వారికి మాత్రమే రూ. 500 బోనస్ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. తెలంగాణలో 90 శాతం మంది రైతులు దొడ్డు వడ్లు మాత్రమే సాగు చేస్తారు. కేవలం 10 శాతం మంది రైతులు మాత్రమే వారి కుటుంబ అవసరాల కోసం సన్న వడ్లు పండించి మిగిలింది అమ్ముకునే వారు ఉన్నారు. నేడు అధికారంలోకి రాగానే కేవలం సన్నబడ్లకు మాత్రమే మద్దతు ధర ఇస్తామని అనడం వారి బోగస్ మాటలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై ప్రశ్నించే గొంతుక నేను అని మాయమాటలు చెప్పి బ్లాక్ మెయిల్ దందాలకు తెరలేపి డబ్బులు వసూలు చేసిన తీన్మార్ మల్లన్నకు ఇప్పుడు ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తమ విలువైన ఓటుతో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 56 కేసులను వెనకేసుకున్న ఒక క్రిమినల్ తీన్మార్ మల్లన్న మన పట్టభద్రుల ఎమ్మెల్సీగా అర్హుడా..?, లేక దేశ ప్రముఖ విద్యా సంస్థ బిట్స్ పిలానీలో చదివి ఉన్నత విద్యావంతుడిగా సమాజ సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన ఒక విజనరీ నాయకుడు రాకేష్ రెడ్డి మన పట్టభద్రుల ఎమ్మెల్సీగా అర్హుడా...? అనేది పట్టభద్రులు ఆలోచించాలని కోరారు. ఆలోచించి...మరో నలుగురితో చర్చించి భారత రాష్ట్ర సమితి నిలబెట్టిన ఏనుగుల రాకేష్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలపించాలని పిలుపునిచ్చారు.

## హైకోర్టు న్యాయవాది రాపోల్ భాస్కర్‌కు పరామర్శ



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ తల్లి రాపోలు రామలక్ష్మమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్ మంగళవారం హైదరాబాద్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలకోటి మహేందర్ మాట్లాడుతూ రాపోలు రామలక్ష్మమ్మ అందించిన స్ఫూర్తితోనే ఆమె కుమారుడైన రాపోలు భాస్కర్ రెండు తెలుగు రాష్ట్రాలలో గొప్ప న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించి బాధితులకు ఉచితంగా న్యాయ సహాయం, సలహాలు, సూచనలు చేస్తూ తమలాంటి న్యాయవాదులకు ఆదర్శంగా నిలుస్తూ వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నాడని అన్నారు. ఆమె లేని లోటు కుటుంబానికి తీరనిదని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది వేముల రమేష్, హనుమకొండకు చెందిన న్యాయవాది కొత్తపెల్లి చిరంజీవి, దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ పునరుద్ధరణకు సహకరించండి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చౌటుపర్తి గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహా పునరుద్ధరణకు దాతలు సహకరించాలని ఆంజనేయ భక్తమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సుమారు పది సంవత్సరాల క్రితం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసుకున్న 60 అడుగుల అతిపెద్ద ఆంజనేయ స్వామి విగ్రహం పునరుద్ధరణకుగాను వచ్చే హనుమాన్ జయంతి వరకు పూర్తి చేయుటకు సంకల్పించామని, విగ్రహ పగుళ్లు సరి చేయడం, పంచరంగులు వేయడం, గ్రామ ప్రజల సుఖశాంతుల కోసం హోమం నిర్వహించడం ,విగ్రహ ప్రదేశంలో కనీస వసతులు కల్పించుటకు గాను గ్రామంలోని ,చుట్టుపక్కల గ్రామాల్లో గాని దాతలు ముందుకు వచ్చి సహకరించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎలకటి సమ్మిరెడ్డి, గూడెం కృష్ణమూర్తి, సతీష్ అయ్యగారు, బొక్క భిక్షపతి, డాక్టర్ మురళీధర్ రెడ్డి, పురెల్లా రంజిత్, తోట సదయ్య, కె.శ్రీను, కె.వినయ్ కుమార్, కర్ర రమణారెడ్డి పాల్గొన్నారు.

## నెల్లికుదురు గడ్డ... ఇసుక మాఫియాకు అడ్డా !

### పట్టించుకోని అధికారులు

### యథేచ్ఛగా అక్రమ రవాణా




**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఇసుక మాఫియాకు ఒక అడ్డాగా మారిపోయింది. ఇక్కడ, అందరూ ఆశ్చర్య పోవాల్సిన విషయమేమంటే రెవెన్యూ, పోలీస్ వ్యవస్థకు ఇక్కడ జరుగుతున్న దందా గురించి తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడం వీరికి వెన్నతో పెట్టిన విద్య లాగా వ్యవహరిస్తూ ఉంటారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎన్నోవేల ట్రాక్టర్లు ప్రతి నెల అక్రమంగా, ఇసుకను తరలించినప్పటికీ ఏ రోజు కూడా పోలీసు వారు కానీ, రెవెన్యూ అధికారులు కానీ పట్టుకున్న దాఖలాలు లేవు. రాజకీయ నాయకుల అండదండలను చూసుకొని ఇసుక మాఫియా రెచ్చిపోవడం జరిగింది. ప్రస్తుతం నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం, జేపురం, కౌసల్య దేవరపల్లి తదితర ప్రాంతాలలో ఇప్పటికీ, ఇసుక దందా, ఇష్టారాజ్యంగా జరుగుతున్నా అడిగిన నాథడే కరువయ్యాడు. దీంతో ఇసుక మాఫియా ఆటలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ సేవ గొప్పది

### రిటైర్డ్ ఐపీఎస్ బి.మల్లా రెడ్డి



**వరంగల్ వాయిస్, విజయవాడ :** 40 ఏళ్ల నిరంతర ప్రభుత్వ సేవను పూర్తి చేస్తున్నందున ఈ రోజు తన జీవితంలో ఒక చిరస్మరణీయమైన, మరపురాని రోజని ఏపీ విజిలెన్స్, ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ బి. మల్లా రెడ్డి ఐపీఎస్ రిటైర్డ్ తెలిపారు. ఇది భగవంతుడి దయతో తనకు లభించిన అరుదైన సంఘటన అని అన్నారు. సరిగ్గా 40 ఏళ్ల క్రితం 21 మే 1984న జాతీయ బ్యాంకు అయిన సిండికేట్ బ్యాంక్‌లో అగ్రికల్చరల్ ఆఫీసర్‌గా చేరి, 1987 సెప్టెంబర్‌లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా పోలీసు డిపార్ట్‌మెంట్‌లో చేరి తన కెరీర్‌ని ప్రారంభించినట్లు తెలిపారు. తన 40 ఏళ్ల కెరీర్‌లో అప్యాయత పంచిన స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు, పెద్దలు, సహోద్యోగులు, జూనియర్, సీనియర్ అధికారులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా జూన్ 2020లో తెలంగాణలో పదవీ విరమణ పొందిన తర్వాత ఏపీ ప్రభుత్వంలో సేవ చేసే అవకాశం కల్పించినందుకు ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బి.మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ‘టీఎస్’ స్థానంలో ‘టీజీ’ తక్షణమే అమలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, ములుగు :** టీఎస్ స్థానంలో టీజీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేసినందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తక్షణమే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే ‘టీఎస్’ స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలుబడ్డాయన్నారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్ ను టీఎస్ బదులుగా టీజీని వాడాలని కలెక్టర్ కోరారు.

## ఆయిల్ పామ్ సాగు పెంచాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆయిల్ పామ్ సాగు పెంచాలని మండలాల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులతో జిల్లా వ్యవసాయ అధికారి కోర్స అభిమన్యుడు, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించి తెలిపారు. రైతులందరూ కూడా పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ పంట వేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారులకు, ఉద్యాన అధికారులకు, విస్తరణ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ పంటతో స్థిరమైన ఆదాయం సుమారుగా ఎకరాకు ఒక లక్ష రూపాయలు వస్తుందని తెలిపారు. ఈ విధంగా ఆదాయం నాలుగవ సంవత్సరం నుంచి ముప్పై సంవత్సరాల వరకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ, శోభన్ బాబు, రాజ నరేందర్ పాల్గొన్నారు.

## బూత్ అధ్యక్షులు, బూత్ కోఆర్డినేటర్స్ సమావేశం



**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని పరకాల టౌన్‌లో బూత్ అధ్యక్షులు, బూత్ కోఆర్డినేటర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతిలాల్, పరకాల టౌన్ అధ్యక్షుడు మార్త భిక్షపతి, పరకాల టౌన్ పరకాల రూరల్ అధ్యక్షుడు బూత్ అధ్యక్షులు, బూత్ ఇంచార్జులు, బూత్ కోఆర్డినేటర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన వాసుదేవ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం ఆశించి రాలేక పోయిన సందర్భంగా అధిష్ఠానం నిర్ణయం మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా హైదరబాద్ లోని వారి నివాసంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ డా.కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి కలిశారు. వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి పూర్తి సహకారం అందించాలని, సమిష్టిగా పనిచేయాలని వాసుదేవ రెడ్డికి కేటీఆర్ సూచించడం జరిగింది. భవిష్యత్తులో పార్టీలో సముచితమైన స్థానం, మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని వాసుదేవ రెడ్డి చెప్పారు.




# కేన్స్ చిత్రోత్సవం.. ఓ మరువలేని అనుభూతి




### నటి కియారా అద్వానీ వెల్లడి

'కేన్స్ చిత్రోత్సవాల్లో పాల్గొనడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తానని బాలీవుడ్ నాయిక కియారా అడ్వాణీ అన్నారు. తనదైన నటనతో మెప్పించే ఈ భామ.. ఇటీవలే కేన్స్ చిత్రోత్సవాల్లో మెరిసి సినీప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన 'ఉమెన్ ఇన్ సినిమా' అంశంపై జరిగిన చర్చా వేదికలో పాల్గొంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ వేడుకలోని తన అనుభవాలు, రాబోయే ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తిర విషయాలను కియార పంచుకుంది. కేన్స్ చిత్రోత్సవాలకు హాజరవ్వడం సంతోషంగా ఉంది. నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఇది నా కెరీర్‌లోనే ఎంతో మధురమైన జ్ఞాపకంగా ఉండిపోతుంది. దాదాపు 20ఏళ్ల క్రితం నా కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకకు హాజరయ్యాను. చిన్నప్పుడు దీని గురించి ఇంటర్నెట్ ద్వారా తెలుసుకునేదాన్ని. కానీ.. నేను ఒక సెలబ్రెటీగా ఇలాంటి ప్రతిష్మాత్మక వేడుకలో పాల్గొంటానని ఆ సమయంలో నాకు తెలీదు. కేన్స్ చిత్రోత్సవం నాకు ఎప్పటికీ మర్చిపోలేని ఒక అనుభవం' అంటూ ఆనందం వ్యక్తం చేసింది. యాక్షన్ చిత్రాల్లో నటించడానికి చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్నాను. 'వార్ 2', 'డాన్ 3'లతో ఆ కోరిక నెరవేరబోతుంది. ఇవి నా కెరీర్‌లోనే పెద్ద ప్రాజెక్టులు. ప్రేమకథలు, కామెడీ..ఇలా అన్ని జానర్లలో పనిచేశాను. కానీ చాలా కాలంగా పూర్తిగా యాక్షన్ నేపథ్యంలో సాగే చిత్రాల్లో నటించడం కోసం వేచి చూస్తున్నాను. ఆ అవకాశం ఇప్పుడు వచ్చింది. ఒకానొక సమయంలో 'షేర్షా' సినిమాలో నేను భాగమైనప్పుడు.. 'ఓ మై గాడ్ ఇదొక యుద్ధానికి సంబంధించిన యాక్షన్ చిత్రం. ఇలాంటి ప్రాజెక్టులో ఈమె నటిస్తుందా..?' అని కొంతమంది నా మీద విమర్శలు చేశారు. కానీ.. ప్రస్తుతం భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న రెండు పెద్ద ప్రాజెక్టులు నా చేతుల్లో ఉన్నాయి. ఈ సినిమాల్లో నన్ను నేను నిరూపించుకోవడమే ముఖ్యం అని తెలిపింది.

# సుధీర్ బాబు హరోంహర విడుదల వాయిదా

సింగిల్ స్క్రీన్ సినిమా హాల్స్ కొన్ని రోజులపాటు మూసి వేస్తున్నామంటూ ఒక పక్క ప్రకటనలు వస్తుంటే, ఇంకో పక్క, సుమారు ఒక అరడజను సినిమాలు మే 31న విడుదల చేస్తున్నామంటూ ప్రకటించారు. ఆలా ప్రకటించిన వాటిలో సుధీర్ బాబు నటించిన 'హరోం హర' సినిమా కూడా వుంది. జ్ఞానశేఖర్ ద్వారక ఈ చిత్రానికి దర్శకుడు, మాళవిక శర్మ కథానాయికగా నటించింది. సునీల్ ఒక ముఖ్య పాత్రలో నటించారు. చిత్తూరు నేపథ్యంలో జరిగిన ఒక పీరియడ్ డ్రామా ఇది. సుధీర్ బాబు, తన మామయ్య కృష్ణ గారి పుట్టినరోజు అయిన మే 31 సందర్భంగా ఈ సినిమా విడుదల చేద్దామని ముందుగా అనుకున్నారు. అయితే ఇప్పుడు ఆ తేదీకి విడుదల చెయ్యలేకపోతున్నామని, జూన్ 14 కి విడుదల వాయిదా వేశామని చెపుతున్నారు. మే 31 మిస్ అయినందుకు ఒక పక్క బాధగా వున్నా, జూన్ నెలలో విడుదల చేస్తున్నందుకు తనకి బాగా కలిసి వచ్చిన నెల అది అని చెపుతున్నారు సుధీర్ బాబు. ఎందుకంటే తన సినిమాలు 'సమ్మోహనం', 'ప్రేమ కథా చిత్రం' ఈ జూన్ నెలలోనే విడుదలై మంచి విజయాలు సాధించాయని చెపుతున్నారు. ఇప్పుడు ఈ 'హరోం హర' కూడా ఈ జూన్ 14న విడుదలై తనకి మంచి విజయాన్ని అందిస్తుందని ఆశిస్తున్నట్టుగా చెపుతున్నారు సుధీర్ బాబు. ఈ సినిమాలో సుధీర్ బాబు చిత్తూర్ యాసలో తన మాటలు చెపుతారని, ఇందుకోసం ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నట్టుగా తెలుస్తోంది.




# గం.. గం.. గణెళిశా'తో వస్తోన్న ఆనంద్ దేవరకొండ

### 31న విడుదల కానున్న చిత్రం



'గం.. గం.. గణెళిశా'తో ఆనంద్ దేవరకొండ థియేటర్లలో సందడి చేయనున్నారు . ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని ఉదయ్ శెట్టి తెరకెక్కించారు. కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి సంయుక్తంగా నిర్మించారు. ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక కథానాయికలు. ఈ సినిమా ఈ నెల 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు వంశీ పైడిపల్లి, రచయిత విజయేంద్ర ప్రసాద్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. 'దర్శకుడు ఉదయ్ నా దగ్గర పని చేశాడు. అంకిత భావం, కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి. ఈ సినిమా తప్పకుండా విజయవంతమవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. బేబి' ట్రైలర్ జులైలో విడుదల చేశాం. అప్పుడు వర్షం పడింది. ఇప్పుడు మేలో ఈ ట్రైలర్ విడుదల చేశాం. ఇప్పుడూ వర్షం పడింది. 'బేబి'లాగే ఈ సినిమాతోనూ ఆనంద్‌కు విజయం దక్కాలని కోరుకుంటున్నా' అన్నారు దర్శకుడు వంశీ పైడిపల్లి. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ.. 'తొలిసారి ఈ సినిమాలో ఓ హుషారైన విభిన్నమైన పాత్ర పోషించా. భయం, అత్యాస, కుట్ర అనే అంశాల్ని కేంద్రంగా చేసుకుని అల్లుకున్న క్రైమ్ కామెడీ ఇది. చిత్రసీమలో ఎవరైనా ఏదైనా సాధిస్తే కొన్ని గ్రూప్స్ మాత్రమే సెలబ్రేట్ చేస్తున్నాయి. అది సరికాదు. మనమంతా మన ఇండస్ట్రీ వాళ్లు సాధించే విజయాల్ని వేడుక చేసుకోవాలి' అన్నారు. 'వినాయక చవితి చుట్టూ తిరిగే కథతో ఈ సినిమా రూపొందించాం. వినోదాత్మకంగా ఉంటూనే ట్విస్ట్‌లు థ్రిల్ పంచుతాయి' అన్నారు దర్శకుడు ఉదయ్. కార్యక్రమంలో సాయి రాజేశ్, సారిక, కేదార్, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.





# తీన్మార్ 'మల్లన్న' దూకుడు

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న హవా**

**బ్రహ్మరథం పడుతున్న నిరుద్యోగులు, గ్రాడ్యుయేట్స్**

**వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో అపూర్వ స్వాగతం**

**మల్లన్న ప్రజాసేవలపై ప్రశంసలు**

**అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామంటూ భరోసా**













**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** వరంగల్–నల్గొండ–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న హవా కొనసాగుతోంది. ప్రశ్నించే గొంతుక, ప్రజా పక్షపాతికి నిరుద్యోగులు, పట్టభద్రులు బ్రహ్మరథం పడుతున్నారు. ఉమ్మడి వరంగల్–నల్గొండ–ఖమ్మం జిల్లాల్లో ఎక్కడికి వెళ్ళినా.. పట్టభద్రులు మల్లన్నకు సాదర స్వాగతం పలుకుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని మల్లన్న గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. సెగ్మెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాన్ని కవర్ చేస్తూ..పట్టభద్రులు, నిరుద్యోగులను కలుస్తున్నారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్స్, నిరుద్యోగులు, మేధావుల నుంచి ప్రశ్నించే గొంతుకకు అపూర్వ మద్దతు దొరుకుతోంది.

### రాజీ లేని పోరాటం..

తెలంగాణ నియంత కేసీఆర్ పై మల్లన్న చేసిన రాజీలేని పోరాటాన్ని వారే మల్లన్నకు గుర్తు చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రకటించిన ఉద్యోగాల వివరాలను ఇవ్వాలంటూ తీన్మార్ మల్లన్న అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిప్రజెంటేషన్ ఇవ్వడం వారిని ఆకట్టుకున్నట్లు చెబుతున్నారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని ఎండగడుతూ.. మల్లన్న చేసిన పోరాటాలను అస్సలు మర్చిపోలేమంటున్నారు. ఈ విషయంలో తెలంగాణలో ఉండే ప్రతి పౌరుడికి అర్థం అయ్యేలా మల్లన్న క్యూన్యూస్ వేదికగా చేసిన ప్రసారాలు పట్టభద్రులు, నిరుద్యోగులు, మేధావుల మన్ననలను పొందాయంటున్నారు. కేసీఆర్ కందాన్ పాలనకు చరమ గీతం పాడడంలో తీన్మార్ మల్లన్న కీలక భూమికను పట్ట భద్రులు ఎవరూ.. మర్చిపోలేరని గుర్తు చేస్తున్నారు. అందుకే ఈసారి ప్రజా సమస్యలపై.. అలుపెరుగని పోరాటాలు చేసిన ప్రశ్నించే గొంతుకను గెలిపించుకుంటామని భరోసా నిస్తుండడం విశేషం.









# ప్రశ్నించే గొంతుకను గెలిపించండి..

**అభివృద్ధికి పట్టం కట్టండి..**

**కొట్లాడి తెచ్చిన తెలంగాణ కొరివి దయ్యాల పాలైంది**

**పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఈటల**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను గెలిపించండి..అభివృద్ధికి పట్టం కట్టండి..అంటూ ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కొరివి దయ్యాల పాలైందనా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కొత్తవాడ పద్మశాలి భవన్ లో అల్లం నాగరాజు అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన పలకరింపులో ఈటల రాజందర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, ప్రత్యేక ఆహ్వానితులుగా సిని హీరో అభినవ్ సర్ధార్, అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ నీళ్ళకోసం, నిధుల కోసం, నియామకాలకోసం స్వరాష్ట్రం సాధించుకుంటే నియామకాల ఊసే ఎత్తని గద్దలను తరిమి దొంగ హామీల రాబందుల చేతిలో రాష్ట్రాన్ని పెట్టి మోసబోయామన్నారు. ఇగనైన మనం మన గొంతుకలు వినిపించకపోతే రాష్ట్రం దరిద్రరేఖలో నుంచి బయటపడడం కష్టం అన్నారు. పట్టభద్రుల ఓటూ విలువైందని ప్రతి ఓటరు పోటీలో ఉన్న అభ్యర్థులను క్షుణ్ణంగా పరిసిలించి వేయాలని సూచించారు. గత ఎన్నికల్లో 26వేల ఓట్లు దుర్వినియోగం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టభద్రులు తమ ఓటు వేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. బ్యాలెట్ లో మొదటి వరుసలో ఉన్న బీజేపీ బలపరిచిన అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రియారిటి ఓటు వేసి గెలిపించాలని కొరారు.

సభాధ్యక్షుడు అల్లం నాగరాజు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశంలో పట్టభద్రుల ఓటు కీలకమన్నారు. అట్టి ఓటు నిర్వీర్యం కాకుండా పట్టభద్రులు ఆలోచించి అభివృద్ధి పథం వైపు నిలబడే గొంతుకను గెలిపించుకోవాలన్నారు. రెండో ప్రధాన్యత ఓటు కూడ ప్రేమెందర్ రెడ్డికి వేసి ఆశీర్వదించాలన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, కుసుమ సతీష్ బాబు, కన్వీనర్ పొట్టి శ్రీనివాస్, న్యాయవాదులు, కులసంఘాలు, విద్యార్థి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా రాయుళ్లపై చర్యలు తీసుకోవాలి

**గిరిజనుల భూములను వారికే కేటాయించాలి**

**ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రం శనిగపురం వీరారం తండాకు చెందిన అమాయక గిరిజనుల వారసత్వ భూములను మరో గిరిజన జిల్లా స్థాయి ప్రభుత్వ ఉద్యోగి తన భార్య పేరుతో భూ కబ్జాకు పాల్పడుతున్నాడని లంబాడ హక్కుల పరిరక్షన సమితీ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ఆరోపించారు. సర్వే నెంబర్ 274 లో బీసీ కాలనీలో వీరారం తండా గిరిజనులకు 1974 వ సంవత్సరం నుంచి 38/ఇ, టెనేన్స్ యాక్ట్ ద్వారా సంక్రమించిన 16 ఎకరాల భూమి ఉందన్నారు. అయితే జిల్లా స్థాయి ప్రభుత్వ ఉద్యోగి అంగ బలం, అధికారుల అండదండలతో తన భార్య పేరున 1.20ఎకరాల భూమిని పట్టా చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూమిలో ఇంటిని నిర్మించుకుని మిగతా భూమిని ప్లాట్లుగా చేసి అమ్ముకున్నాడన్నారు. అయితే ఈ భూమి ఏ విధంగా సంక్రమించిందని సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరగా రెవిన్యూ సిబ్బంది ఆ సర్వే నంబర్ భూమికి సంబంధించిన ఏ విధమైన ఆధారాలు, లింకు డాక్యుమెంట్లు తమ వద్ద లేవని లిఖితపూర్వకంగా ఇవ్వడం శోచనీయమన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భూకబ్జాలకు పాల్పడే వ్యక్తులు ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్న జిల్లాస్థాయి ప్రభుత్వ ఉద్యోగితోపాటు అతని భార్యపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అతనిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలన్నారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు భూక్య శ్రీను, రవీందర్, లాల్ సింగ్, భీమ, బాసు, రూప్లి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనేయ స్వామికి.. ప్రత్యేక పూజలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీ హనుమద్గిరి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం సందర్భంగా ఉదయం ఆరు గంటలకు పంచామృత అభిషేకం, చందన సేవ తరువాత కరెన్సీ నోట్లు, నాణేల మాలతో అలంకరణ, అనంతరం ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచారి ఆధ్వర్యంలో గోత్రం నామార్చన ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు హనుమాన్ దీక్ష భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అన్నదానం కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, కరు దశరథ్ కుమార్, మాదాసు మొగులయ్య, గంద్రతి సుధాకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేట మండల కేంద్రంలో ఆరు శతాబ్దాలు చరిత్ర కలిగిన అతి పురాతనమైన శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారం వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. యాగ్నీకులు వీరవెల్లి వేణుగోపాలాచార్యులు అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి ఆధ్వర్యంలో అంకురారోహణము, విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధన పూజ, హెూమం నిర్వహించారు. అనంతరం ద్వజారోహం, గరుడ పటం ఎగరవేశారు. తర్వాత గరుడ ముద్ర ప్రసాదాలు సంతానం లేని దంపతులకు, భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల భిక్షపతి, గ్రామ పెద్దలు జిన్నా, ప్రతాప్సేనారెడ్డి, కృపాకర్ రెడ్డి, దిడ్డి రమేష్, గన్ను వేణుగోపాల్, కంబత్తుల ప్రకాష్, అనుకారి అశోక్, గొట్టిముక్కుల చంద్రప్రకాష్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## రేపు తిరు నక్షత్రోత్సవం

**కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా ఉత్సవాలు : ఈవో ఎస్.మహేష్**

**వరంగల్ వాయిస్, రేగొండ :** రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం శ్రీ స్వామి వారి జయంతి (తిరునక్షత్రం) సందర్భంగా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహనాధికారి ఎస్.మహేష్, చైర్మన్ ముల్కనూరి భిక్షపతి తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి శ్రీ సుదర్శన నరసింహా హెూమం, అభిషేకం వంటి కార్యక్రమాలు జరిపించడంతో పాటు, మధ్యాహ్నం ఆరగింపు, తీర్థ ప్రసాద గోష్టి, సాయంత్రం ఆరు గంటల నుంచి నరసింహ అవతార నామ కీర్తనలు, శ్రీ స్వామి వారి స్తంభం ముందు అవతరించు అనుకరణముతో శాంతి పటములు, మంత్రపుష్పం, హారతి వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం చిన్నరదోత్సవం, నివేదన వంటి ఉత్సవాలతో పాటు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఈవో మహేష్, చైర్మన్ భిక్షపతి పేర్కొన్నారు. స్వామివారి జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్న దృష్ట్యా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ తిరునక్షత్రం సందర్భంగా జరిగే ఉత్సవాల్లో ఆలయ జూనియర్ అసిస్టెంట్ కొముర్రాజు రవి, సిబ్బంది గోరంట్ల శ్రావణ్, సొన్నాయిల సుధాకర్, నాగుల సుదర్శన్ తదితరులు పాల్గొని ఆలయాన్ని ముస్తాబు చేయడంలో నిమగ్నమయ్యారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com